క్లుప్తంగా

విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు ప్రారంభం



విగ్రహాల ఊరేగింపు

బొంరాస్‌పేట: మండలంలోని రేగడిమైలారంలో నాలుగు రోజుల పాటు నిర్వహించే బసవన్న విగ్రహప్రతిష్ఠాపన ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. గ్రామ వీరశైవ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి 29 వరకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మొదటి రోజు సోమవారం గంగా పూజ, దీపారాధన, సాయంత్రం గ్రామంలోని వీధులగుండా విగ్రహాలను ఊరేగించారున. కార్యక్రమల్లో గ్రామపెద్దలు గోవిందరెడ్డి, దశరథ్, శ్యామలయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, గుండప్ప, కృష్ణయ్య తదితరులున్నారు.

శ్రీరాచన్నస్వామి అలంకరణలో పరమశివుడు



తాండూరు టౌన్ : శ్రావణమాసం నాల్గొవ సోమవారాన్ని పురస్కరించుకుని తాండూరు పట్టణంలోని భావిగి భద్రేశ్వరస్వామి దేవస్థానంలోని శివాలయంలో పరమశివుడు సంగారెడ్డి జిల్లా బడంపేట శ్రీ రాచన్నస్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

అనంతుడి సేవలో శృతి



అనంతపద్మనాభ స్వామిని దర్శించుకున్న బంగారు శృతి

అనంతగిరి: వికారాబాద్ సమీపంలోని అనంత పద్మనాభ స్వామిని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం అర్చకులు ఆలయం స్థల పురాణం, స్వామి వారి మహాత్యాన్ని వివరించారు. ఆమె వెంట రాష్ట్ర నాయకులు శివరాజు, కేపీరాజు, వడ్ల నందు పాల్గొన్నారు.

శ్రావణ మాస పూజలు



కుంకుమార్చన చేస్తున్న మహిళలు

ధారూరు: మండల కేంద్రంలోని శ్రీకపిలేశ్వర స్వామికి నాల్గొవ శ్రావణ సోమవారం పూజలు నిర్వహించారు. భక్తులు శివలింగానికి జలం, పంచామృతం, పాలాభిషేకం చేసి అలంకరించి నైవేద్యం సమర్పించి, హారతి ఇచ్చి మొక్కుకున్నారు. ప్రథమ పూజ్యులు గణనాథునికి తర్వాత పార్వతీమాత, కుమారస్వామి, వీరభద్రేశ్వరస్వామి, నాగదేవత, నందీశ్వరులకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి చెన్న బసవయ్యస్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. పార్వతీమాతకు మహిళలు కుంకుమార్చన చేశారు.

హైడ్రా 111 జీఓ పరిధిలోకి రాదు

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కీసరి సంజీవరెడ్డి

మొయినాబాద్: ప్రభుత్వం హైదరాబాద్‌లోని చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా 111 జీఓ పరిధిలోకి రాదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కీసరి సంజీవరెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని చెరువుల ఎఫ్‌టీఎల్‌లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేస్తుంటే 111 జీఓ పరిధిలోకి కూడా హైడ్రా అధికారులు వస్తారని కొన్ని మీడియా సంస్థలు అసత్య ప్రచా రం చేస్తున్నాయన్నారు. సామాన్య ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. హైడ్రా అక్కడి వెళ్లదని.. దీంతో మాకు సంబంధం లేదని.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన ఉందన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దన్నారు. కొన్ని మీడియా సంస్థలు చేసే తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దన్నారు.



కుల్కచర్ల: కృష్ణాష్టమి వేడుకల్లో బీజేపీ నేత ప్రహ్లాదరావు



పెద్దేముల్: సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు



వికారాబాద్‌లో రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు



కృష్ణుడి వేషధారణలో చిన్నారి



కొడంగల్ : శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారి

శోభాయమానం..

కృష్ణాష్టమిని పురస్కరించుకొని సోమవారం జిల్లాలోని ఆయా గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చిన్నికృష్ణుడి, గోపికల వేషధారణలో అలరించారు. కోలాటాలు ఆడుతూ.. ఉట్టికొట్టి సందడి చేశారు. పలు ఆలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.

–సాక్షి, నెట్‌వర్క్



ధారూరు: దాండియా ఆడుతున్న చిన్నారులు



ధారూరు: ఉట్టి కొడుతున్న చిన్నారి



దుద్యాల్: హకీంపేటలోని శ్రీరాకమకొండ స్వామి ఆలయంలో..



బొంరాస్‌పేటలో..



అనంతగిరి: బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో..



దౌల్తాబాద్: గోకులాష్టమి వేడుకల్లో చిన్నారులు



పూడూరు: సోమన్‌గుర్తిలో..



తాండూరు టౌన్ : చిన్నికృష్ణుడికి జోల పాడుతున్న మహిళలు



మర్పల్లి: పట్లూర్‌లో కోలాటం ఆడుతున్న చిన్నారులు



పరిగిలో శ్రీకృష్ణుడిని ఊరేగిస్తున్న భక్తులు

భవన నిర్మాణానికి సహకరించండి

కురువ సంఘం నాయకుడు జగదీశ్




విరాళం అందజేస్తున్న సంఘం నాయకులు

తాండూరు రూరల్: తాండూరు శివారులో నిర్మిస్తున్న కురవ సంఘం భవన నిర్మాణానికి సహకరించాలని కురవ సంఘం తాండూరు నియోజకవర్గ అధ్యక్షుడు నాగారం జగదీశ్ కోరారు. మండలంలోని గౌతపూర్ గ్రామంలోని మల్లిఖార్జున దేవాలయంలో కురవ సోదరులు సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా జగదీశ్ మాట్లాడుతూ.. తాండూరులో కురువ సంఘం నిర్మాణానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి భూమి కేటాయించారని పేర్కొన్నారు. కావునా సంఘం సోదరులు తనవంతుగా ఆర్థిక సహాయం చేయాలన్నారు. చాలా మంది తన వంతుగా విరాళాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పూజారి పాండు, జినుగుర్తి నర్సింలు, చీమల నర్సింలు, కుర్వ మహిపాల్, గౌడి రాముయాదవ్, పల్లె వెంకటయ్య, చిట్టిఘనాపూర్ వెంకటయ్య, రాజు, భీమయ్య, సురేష్, శ్రీను ఉన్నారు.

చట్టాలపై అవగాహన

ఎస్‌ఐ ఎండీ రవూఫ్

బొంరాస్‌పేట: ఆడపిల్లలకు అమ్మలాంటి చట్టాలు, నాన్నలాంటి పోలీసు రక్షణ ఉంటుందని ఎస్సై ఎండీ.రవూఫ్ అన్నారు. సోమవారం మండలంలోని బొట్లోనితండా బాలికల ఆశ్రమ పాఠశాలలో చట్టాలు, పోలీసు రక్షణ, సమాజం పట్ల అప్రమత్తత తదితర అంశాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలపై బాలికలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, గుడ్ టచ్–బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, షీ టీంలు, ఈవ్ టీజింగ్, డయల్ 100 గురించి వివరించారు. మహిళా పోలీసు విభాగాలను, పోలీసు సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విక్రమ్‌సింగ్, ఉపాధ్యాయుడు రాజన్న తదిరులున్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ ఎండీ రవూఫ్

దాతల సహకారం మరువలేనిది



మహేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

దోమ: దేవాలయాల అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదని పాలేపల్లి గ్రామస్తులు అన్నారు. సోమవారం మండలంలోని పాలేపల్లి గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయానికి చేవెళ్లకు చెందిన మహేశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి మైక్‌సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మహేశ్వర్‌రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి గ్రామస్తులమంతా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

అనంతగిరి: వికారాబాద్‌కు సమీపంలోని బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయం అభివృద్ధికి హైదరాబాద్‌కు చెందిన శ్రీ కృషి కన్‌స్ట్రాక్షన్ యజమాని మురళీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులకు రూ.25 వేలు అందజేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పుండరీకం సత్యనారాయణ, మైపాల్‌రెడ్డి, మాణిక్‌ప్రభు, వీరన్న, వీరేశం, రమేష్ పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న మురళీకృష్ణ

బాధిత కుటుంబానికి చేయూత



చెక్కు అందజేసిన సత్యనారాయణరెడ్డి

ధారూరు: మండలం పరిధిలోని నాగారం గ్రామంలో విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన అంబేద్కర్ హమాలీ సంఘం అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ కుటుంబానికి రూ. లక్ష ఆర్థిక సహాయం చేయనున్నట్లు ధారూరు పీఏసీఎస్ చైర్మన్ వై. సత్యనారాయణరెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం రాత్రి బాధిత కుటుంబ సభ్యులకు రూ.50 వేలు అందజేశారు. మిగిలిన రూ. 50 వేలు త్వరలో అందించనున్నట్లు తెలిపారు. అలాగే, హమాలీ చార్జీలను సంచికి రూ.5 నుంచి రూ.7కు పెంచాలని కోరుతూ చైర్మన్ సత్యనారాయణరెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం అంబేద్కర్ హమాలీ సంఘం నూతన అధ్యక్షుడిగా బోడ హన్మంత్, ప్రధాన కార్యదర్శిగా గోపాల్, కోశాధికారిగా బందెయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు గోపాల్‌రెడ్డి, మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ‘పల్లె పలకరింపు’

బొంరాస్‌పేట: బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన ‘పల్లె పలకరింపు’ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు సోమవారం గ్రామాల్లో పర్యటించారు. మండలంలోని తుంకిమెట్ల తదితర గ్రామాల్లో బీజేపీ నాయకులు పర్యటించి, మౌలిక సదుపాయాలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తదితర అంశాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు నాగూరావు, మాజీ కార్యదర్శి బాబయ్యనాయుడు, మండల కన్వీనర్ శ్రావణ్, కార్యదర్శి మల్లేశ్, జగదీశ్, శ్రీనివాస్, రాజు ఉన్నారు.

నేడు బాలగోపాలం

కొడంగల్ : పట్టణంలోని కేశవస్వామి ఆలయంలో మంగళవారం బాలగోపాలం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీహరి వశిష్ఠ, మురహరి వశిష్ఠ, హరిప్రసాద్ వశిష్ఠ పేర్కొన్నారు. 27న ఉదయం పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం 3 గంటలకు బాలగోకులం, సాయంత్రం 4 గంటలకు డోలారోహణ మహోత్సవం ఉంటుందన్నారు. ఐదేళ్ల లోపు చిన్నారులతో శ్రీ కృష్ణ వేషధారణ పోటీలు నిర్వహించి విజేతలైన 8 మందికి ఒక్కొక్కరికి 5 గ్రాముల వెండి పతకం బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనదలిచిన వారు 94415 66051 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

పార్కులను అభివృద్ధి చేయాలి

అనంతగిరి: వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ స్థలాలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మహిపాల్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయా వార్డుల్లోని ప్రభుత్వ స్థలాలకు వెంటనే ప్రహరీలు నిర్మించాలన్నారు. పార్కులు అభివృద్ధి చేస్తూ ఆటవస్తువులు బిగించాలన్నారు. ప్రజలు, పిల్లలకు అందుబాటులోకి తేవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సతీశ్, కన్నయ్య, ముత్యం, శ్రీనునాయక్ ఉన్నారు.

కృష్ణస్వామి సేవలు చిరస్మరణీయం



పరిగి: కృష్ణస్వామి విగ్రహానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ అశోక్ తదితరులు

మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్

పరిగి: హైదరాబాద్ తొలి మేయర్ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ అన్నారు. ఆయన 131 జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నగర అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. నగరరూపు రేఖలను మార్చి, దేశంలోని అభివృద్ధి నగరంగా మారడానికి ఆయన కృషి కారణమన్నారు. అంతేకాక నిజాంకాలంలో ముదిరాజ్ మహాసభను ఏర్పాటు చేసి ముదిరాజ్‌ల అభ్యున్నతికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో రాంచంద్రయ్య, సత్య నారాయణ, ముకుందనాగేశ్వర్, మాణిక్యం, అశోక్,మైపాల్ పాల్గొన్నారు.

ఘనంగా కొర్వి కృష్ణస్వామి జయంతి

కుల్కచర్ల: హైదరాబాద్ మాజీ మేయర్ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతిని ముదిరాజ్ సంఘం ఆధ్వరంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారం దక్కాలన్న సంకల్పంతో కృష్ణస్వామి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, బుగ్గయ్య, రాఘవేందర్‌గౌడ్, జానకీరాం చౌహాన్, రుక్కు తదితరులు పాల్గొన్నారు.



కుల్కచర్ల: కృష్ణస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వినాయక ఉత్సవ కమిటీ ఎన్నిక

ధారూరు: ధారూరు వినాయక ఉత్సవ కమిటీని సోమవారం గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌవర అధ్యక్షుడిగా బుజ్జయ్యగౌడ్, అధ్యక్షుడిగా ఎల్. అశోక్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా యు. శశాంక్, బి. రాఘవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్. రవీందర్‌గౌడ్, కోశాధికారిగా రఘుగౌడ్, కార్యదర్శులుగా గిరిగౌడ్, కుమార్, సంయుక్త కార్యదర్శులుగా వెంకటేశ్, నర్సింహ, రాము, సుధాకర్, శివ, మల్లేశ్, మహేశ్, జి.శివకుమార్, సాయి, కార్తీక్ రెడ్డిలను ఎన్నుకున్నారు.



సమావేశమైన గ్రామస్తులు

ఖరీఫ్ కళకళ

- ఆశాజనకంగా పత్తి, కంది పంటలు
- బషీరాబాద్‌లో 12 వేల ఎకరాల్లో సాగు
- కోతకొచ్చిన పెసర, మినుము
- వరిపంట సాగు అంతంతే



కందిలో అంతర్ పంటగా మినుము

బషీరాబాద్: ఈ ఏడాది ఖరీఫ్ పంటలు కళకళలాడుతున్నాయి. అధిక వర్షపాతం నమోదు కాకపోయిన మోతాదుగా కురిసిన వర్షాలకు పత్తి, కంది, పెసర, మినుము పంటలు ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. బషీరాబాద్ మండలంలో 12 వేల ఎకరాల్లో రైతులు వర్షాధార పంటలు సాగు చేస్తున్నారు. మండలంలో 80 శాతంపైగా వర్షాధార వ్యవసాయ భూములు ఉన్నాయి. ఈ భూముల్లో గరిష్టంగా వాణిజ్య పంటలైన పత్తి, కంది, పెసర, మినుము పండిస్తున్నారు. అయితే, ఈ సారి అతిభారీ వర్షాలు కురువకపోవడంతో పంటనష్టం జరుగలేదు. అన్నదాతలు కూడా ఖరీఫ్ సాగుపై గంపెడాశలతో ఉన్నారు. మండలంలోని జీవన్గీ, క్యాద్గిర, గంగ్వార్, మంతట్టి, రెడ్డి ఘణాపూర్, గొట్టిగఖుర్దు, గొట్టిగకలాన్, నవల్గా, పర్వత్‌పల్లి, నీళ్లపల్లి ప్రాంతాల్లో పత్తి అధికంగా సాగు చేస్తున్నారు. అలాగే, కందిలో అంతర్ పంటలుగా పెసర, మినుము సాగు చేశారు. పంటలు ప్రస్తుతం కోతదశకు చేరుకున్నాయి. పురుగు, తెగుళ్ల నుంచి కాపాడుకోవడానికి రైతులు మందుల పిచికారీ చేస్తున్నారు. ముఖ్యంగా పత్తిపంటలకు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తోందని చెబుతున్నారు.

తక్కువగా వరిసాగు

మిషన్ కాకతీయతో మండలంలోని దాదాపు అన్ని చెరువులు మరమత్తులు చేశారు. కాని, ఆశించిన స్థాయిలో వర్షాలు కురువక పోవడంతో రైతులు వరిసాగు అంతంత మాత్రంగానే సాగు చేస్తున్నారు. మండలంలో పెద్ద జలాశయాలు లేకపోవడంతో వరిసాగు ఖరీఫ్‌లో కేవలం 10 శాతం మించడం లేదు. మైల్వార్, దామర్‌చెడ్, కొత్లాపూర్, అల్లాపూర్, రెడ్డిఘణాపూర్, కాశీంపూర్, ఇందర్‌చెడ్, కంసాన్‌పల్లి, బషీరాబాద్, నావంద్గి, మంతన్‌గౌడ్ తదితర గ్రామాల్లో బోరుబావుల కింద వరిసాగు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని జీవన్గీ, నావంద్గీ, ఇదంర్‌చెడ్ ఎత్తి పోతలు మూతపడడంతో వరిసాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోయింది. మండలంలో సుమారు 12 కిలో మీటర్ల మేర కాగ్నానది ప్రవహిస్తున్నా ఎత్తిపోతలు ఉపయోగంలో లేకపోవడంతో లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా పోతోంది.